క్లుప్తంగా

యంత్రాలను వినియోగించుకోవాలి



బాల్కొండ: మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తి దారుల సంస్థ(ఎఫ్‌పీవో)కు స్పైస్ బోర్డు ద్వారా 90 శాతం సబ్సిడీపై రెండు పసుపు ఉడికించే యంత్రాలు, రెండు పసుపును పాలిష్ చేసే యంత్రాలు వచ్చినట్లు చైర్మన్ నాగులపల్లి రాజేశ్వర్ మంగళవారం తెలిపారు. రైతులు యంత్రాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్పైస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ సుందరేషన్, ఉపాధ్యక్షుడు చిన్నయ్య, డైరెక్టర్లు నర్సయ్య, రాజేశ్వర్, గణేశ్, సీఈవో ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోకు వినతి



పెర్కిట్: నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ నవ నిర్మాణ్ విద్యార్థి సేనా నాయకులు మంగళవారం ఎంఈవో రాజాగంగారాంకు వినతి పత్రం అందజేశారు. ప్రత్యేక రోజుల పేరిట విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు వెంకటేశ్ నాయక్, దిలీప్, సాయి కిశోర్, వికాస్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో వర్క్‌షాప్



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రీసెర్చ్ మెథడాలజీ అండ్ ప్రాజెక్ట్ రిపోర్టు ప్రిపరేషన్ అనే అంశంపై వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్‌నకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజ్ హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ వై రామకృష్ణ, రాజ్‌కుమార్ పిళ్లై పాల్గొని ప్రాజెక్ట్ రిపోర్టు ఎలా తయారు చేయాలో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుప్రసాద్, డాక్టర్ లింగన్న, రాజ్‌కుమార్, అంబర్‌సింగ్, శ్యామ్‌కుమార్, మధు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపిక



బాల్కొండ: జాతీయ స్థాయి సైన్స్‌ఫేర్ పోటీలకు ముప్కాల్ మండలం రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని అంకిత ఎంపికైంది. పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సభలో విద్యార్థిని అంకితను ఎంఈవో జక్కుల రవి, ఉపాధ్యాయులు అభినందించారు. పుదుచ్చేరిలో నిర్వహించిన సౌత్ ఇండియా స్థాయి సైన్స్‌ఫేర్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. విద్యార్థినిని గైడ్ చేసిన ఉపాధ్యాయుడు మల్లేశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన



బోధన్ టౌన్: పట్టణ శివారులోని డంపింగ్ యార్డును సబ్‌కలెక్టర్ వికాస్ మహతో మంగళవారం పరిశీలించారు. డంపింగ్ యార్డులో చేపడుతున్న బయోమైనింగ్, వర్మి కంపోస్ట్, డీఆర్‌సీసీ ప్లాంట్లను పరిశీలించి పలు వివరాలను కమిషనర్ వెంకట నారాయణను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డులో చేపడుతున్న డీఆర్‌సీసీని ఇంకా మెరుగుపర్చాలని సిబ్బందికి సూచించారు.

గౌడ కులస్తులు రాజకీయంగా ఎదగాలి



ఆర్మూర్‌టౌన్: గౌడ కులస్తులు రాజకీయంగా ఎదగాలని ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్ అన్నారు. పట్టణంలోని గౌడ సంఘం భవనంలో మంగళవారం గౌడ సంఘం సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, గౌడ సంఘం మాజీ ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం గౌడ కులస్తులు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సర్వే చేసినా.. పారితోషికం రాలే

- సమగ్ర సర్వే ముగిసి రెండు నెలలు దాటినా చెల్లించని వైనం
- పట్టించుకోని అధికారులు



డాటా ఎంట్రీ చేస్తున్న ఆపరేటర్లు(ఫైల్)



సమగ్ర కుటుంబ సర్వేచేస్తున్న అధికారులు (ఫైల్)

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుంటుంబ సర్వేలో పాల్గొన్న సిబ్బందికి ఇంకా పారితోషికం అందలేదు. రెండు నెలలుగా ఎదురుచూస్తున్నా ఖాతాల్లో పడలేదు. సర్వే పూర్తయిన వెంటనే సిబ్బంది ఖాతాల్లో నేరుగా జమ చేసేందుకు ప్రభుత్వం మొదట నిధులు విడుదల చేసినా ఆ తర్వాత నిలిపివేసింది. దీంతో సర్వే సిబ్బందిలో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన వారి రిజర్వేషన్లు పెంచుతామని చేసిన ప్రకటన మేరకు రాష్ట్ర ప్రభుత్వం నవంబర్‌లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేసింది. ఆర్మూర్ పట్టణంలోని 36 వార్డుల్లో 14మంది ప్రత్యేక సూపర్‌వైజర్లు, 180మంది ఎన్యుమరేటర్లతో సమగ్ర సర్వేను ఉన్నతాధికారులు చేపట్టారు. గత ఏడాది నవంబర్ 9 నుంచి 31 తేదీ వరకు కుటుంబ సర్వే నిర్వహించారు. మొత్తం పట్టణంలో 21,079 కుటుంబాల వివరాలను ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టారు. ప్రతి రోజు పది కుటుంబాలు సర్వే చేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో సర్వే సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రతి ఇంటికి తిరుగూతు సర్వేను పూర్తి చేశారు. సర్వేలో వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్, ఉపాధ్యాయులందరూ సర్వే చేయగా సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు విధులు నిర్వహించారు. విధులు నిర్వహించిన సూపర్‌వైజర్లకు రూ. 12వేలు, ఎన్యుమరేటర్లకు రూ.10వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇంత వరకు అది అమలు కాలేదు. అలాగే కుటుంబ సర్వే చేసిన వివరాలను డాటా ఎంట్రీ చేయాల్సి ఉండగా కొంతమంది ప్రైవేట్ డాటా ఎంట్రీ ఆపరేటర్లను తీసుకున్నారు. వారికి ప్రతిరోజు రూ.750 చొప్పున ఇస్తామన్నారు. డాటా ఎంట్రీ పూర్తయినా వారికి సైతం డబ్బులు అందలేదు. ఇటు సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు, అటు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు చేసిన పనికి వేతనాలు అందక పోవడంతో ప్రతిరోజు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చేసిన పనులకు డబ్బులు వచ్చేలా చూడాలని వారు కోరుతున్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ప్రత్యేకాధికారి అంకిత్

బోధన్‌టౌన్: పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాతో పాటు పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని బోధన్ మున్సిపల్ ప్రత్యేకాధికారి అంకిత్ అన్నారు. మంగళవారం బోధన్ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. కార్యాలయంలోని అన్ని గదులను పరిశీలించారు. ప్రజాపాలన సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. పట్టణంలోని వార్డులు వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బల్దియాకు ప్రధాన ఆదాయం చేకూర్చే ఆస్తి పన్ను వసూలు గురించి కమిషనర్ వెంకటనారాయణను వివరాలు కోరగా ఇప్పటి వరకు 40 శాతం వసూలైందని మిగతా 60 శాతం వసూలు చేస్తామని తెలిపారు. రెండు నెలల్లో వంద శాతం వసూలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యాలయంలో మేనేజర్‌తో పాటు ఇతర ఇబ్బంది బదిలీపై వెళ్లడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని కమిషనర్ ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకెళ్లగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

పాఠశాల తనిఖీ

పట్టణంలోని పాండు ఫారం శివారులో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. వంట గదితో పాటు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వసతుల కల్పన, అందిస్తున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ వికాస్ మహతో, కమిషనర్ వెంకటనారాయణ ఉన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



నీలాలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

రెంజల్/ ఎడపల్లి: రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, రైతులు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గంగాకృష్ణ, ఎంఎల్ రాజు, సాయిలు, రాంచందర్, శ్యాం, మునీర్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు. ఎడపల్లి మండలం జైతాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. సింగిల్ విండో చైర్మన్ కరుటూరి సత్యనారాయణ, సూరిబాబు, కృష్ణారావు, బుల్లయ్య చౌదరి, పాష, తోట నవీన్, యాదమ్మ, భూలక్ష్మి, అఖిలేష్, పరశురాం, రైతులు పాల్గొన్నారు.

మందకృష్ణమాదిగ చిత్రపటానికి..



మాక్లూర్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకోవడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, మందకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిరంజీవి, పోశెట్టి, రమేశ్, భాస్కర్, రవి, దర్గాల సాయిలు, తెడ్డు శేఖర్, బాబన్న తదితరులు పాల్గొన్నారు.

అధికారంలో లేకున్నా అభివృద్ధికి నిధులు

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



వేల్పూర్‌లో హైస్కూల్ అదనపు గదుల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలో లేకున్నా అభివృద్ధి పనులకు నిధులు సమకూరుస్తున్నానని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ కోటా నిధులు రూ. 2కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం బీఆర్‌ఎస్ అధికారంలో లేదని, అభివృద్ధి పనులకు నిధులు తీసుకు రావడం కష్టమవుతున్న తరుణంలో అప్పటి రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్‌ను అడగగానే సొంత గ్రామం వేల్పూర్‌లో పలు అభివృద్ధి పనులకు రూ. 2కోట్ల పైచిలుకు నిధులు మంజూరు ఇచ్చారన్నారు. వాటితో పలు అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామప్రజలు తరపున సంతోష్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రశాంత్‌రెడ్డిని గ్రామస్తులు డప్పులతో ఊరేగించారు. ఎంపీడీవో బాలకిషన్, ఎంఈవో రేణుక, హైస్కూలు హెచ్‌ఎం రాజన్న, దేవానందం, బీఆర్‌ఎస్ నాయకులు నాగధర్‌రెడ్డి, రేగుల్లరాములు, సామ మహిపాల్, పిట్లసత్యం, మిట్టపల్లి మహిపాల్, దొల్లరాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్ ప్రతుల దహనం

వర్ని: మండలంలోని హుమ్నాపూర్, పాత వర్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఏకీకృత పెన్షన్ పథకం (యూపీఎస్) ప్రతులను మంగళవారం దహనం చేసి నిరసన తెలిపారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోపాల్, వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ ఇళ్లలో కేంద్రం వాటా ఉంది'

డొంకేశ్వర్: కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు నిర్మించి ఇవ్వబోయే ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వానిది కూడా వాటా ఉందని బీజేపీ మండల అధ్యక్షుడు మగ్గిడి చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరును కూడా మార్చాలని, నరేంద్ర మోదీ ఫొటో పెట్టాలన్నారు. అలాగే రైతు భరోసా నిధులు మండలంలోని ఒక గ్రామ రైతులకు ఇవ్వడం సరికాదని, జనవరి 26న అర్హులైన రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఇచ్చిన మాట తప్పారని విమర్శించారు. నాయకులు ఆరె గంగాధర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడిగా రాధాకిషన్



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణానికి చెందిన జక్కుల రాధాకిషన్ తెలంగాణ బీసీ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీసీ లెక్చరర్ల సంఘం సమావేశంలో జక్కుల రాధాకిషన్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాధాకిషన్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులను రాష్ట్ర అధ్యక్షుడు కాముని సుదర్శన్, ప్రధానకార్యదర్శి మామిడిపల్లి విఠల్ సన్మానించారు. కార్యక్రమంలో పల్లె నివాస్‌గౌడ్, రవీందర్‌గౌడ్, బి రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడిగా..

ఆర్మూర్‌టౌన్: పీడీఎస్‌యూ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న ప్రిన్స్ రాష్ట్ర నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రెండు పీడీఎస్‌యూ ఐక్య విలీన సభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ప్రిన్స్ రాష్ట్ర స్థాయి ముఖ్య కార్యకర్తలు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


సొసైటీని ఏర్పాటు చేయాలి



సీసీవోకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నందిపేట్: మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ నందిపేట గ్రామస్తులు డీసీవో శ్రీనివాస్‌రావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. కార్యక్రమంలో మంద మహిపాల్, దమ్మాయి సుధాకర్, గడ్డం చిన్న రెడ్డి, నాగుల ఆశన్న, కొండాపురం నర్సయ్య, ఎర్రం నడిపి ముత్యం, సాంబారు నారాయణ, బూకా లింబాద్రి, ద్యావతి లింగం, మంగళరం శ్రీను, ఏషల చిన్నయ్య, గొల్ల మల్లయ్య, నాగ ముత్యం, కుమ్మరి సాగర్, కళ రమేశ్, కొండాపురం భోజన్న, దేవేందర్, నాగుల భోజన్న, మంద శశి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



రుద్రూర్: ఎమ్మార్పీస్ మండల నూతన కమిటీని మంగళవారం జిల్లా నాయకులు, మండల ఇన్‌చార్జి భూమయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉషం సాయిలు, ఉపాధ్యక్షులుగా గొంటి సంజు, ఆర్ సాయిరాం, ప్రధాన కార్యదర్శులుగా ఎస్ రాజశేఖర్, షోల సాయికుమార్, రామసాని శ్రవణ్, కోశాధికారిగా పి నగేశ్, నామ్ గణేశ్, కార్యదర్శులుగా బి నరేశ్, ఎస్ సాయికుమార్, ఎస్ సాగర్, ప్రచార కార్యదర్శిగా గుచ్చల సాయికుమార్, సలహాదారులుగా ఆర్ సాయిలు, ఆర్ పోచయ్య, జి రాజయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో బందెల సంజీవ్, యమున, జి పద్మ, సుధ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్నిలో..

వర్ని: ఎమ్మార్పీఎస్ వర్ని మండల అధ్యక్షుడిగా హుమ్నాపూర్ గ్రామానికి చెందిన మేతరి శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మెరుగు కాశీరాం, దండు సాయిలు, ప్రధాన కార్యదర్శిగా యాట్ల రవికుమార్, ఎర్రోళ్ల సాయిలు, అవునూరు సాయిలు, కార్యదర్శిగా చిట్టోళ్ల శ్రీనివాస్, కర్రోళ్ల సాయిలు, అవునూరి సాయి, కోశాధికారిగా రాప గంగాధర్, రాజకుమార్ ఎన్నికయ్యారు.

ఆధ్యాత్మికం

- నేడు రామన్నపేట్ అయ్యలగుట్ట జాతర



వేల్పూర్: మండలంలోని రామన్నపేట్‌లో అయ్యలగుట్ట రాజరాజేశ్వరస్వామి జాతర బుధవారం జరుగనుంది. జాతర కోసం స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏటా మాఘ అమావాస్య రోజున ఈ జాతరను నిర్వహిస్తారు. కొండపైన ఉన్న ఆలయంలో వేద పండితులతో అభిషేకం, అర్చన, నైవేద్యాల స్వీకరణ, రుద్రయాగం, కుష్మాండ బలి, స్వామివారి పల్లకీతో పాటు గుట్టచుట్టూ ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తారు. జాతర కోసం ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.

- ముస్తాబైన చిలుకల చిన్నమ్మ ఆలయం



బాల్కొండ: మండలం శ్రీరాంపూర్‌లో ఉన్న చిలుకల చిన్నమ్మ ఆలయంలో బుధవారం నిర్వహించే ఉత్సవాలకు ముస్తాబైంది. ప్రతి ఏడాది మాఘ మాస అమావాస్య రోజున చిలుకల చిన్నమ్మ ఆలయ ఉత్సవాలు నిర్వహిస్తారు. అందు కోసం ఆలయానికి రంగులు వేసి ముస్తాబు చేశారు. ఉదయం పవిత్ర గోదావరికి గ్రామస్తులు కాలినడకన వెళ్లి గంగనీటితో జలాభిషేకం చేస్తారు. భక్తుల సౌకర్యార్థం వీడీసీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

టీపీసీసీ అధ్యక్షుడిని అడ్డుకుంటాం



ఆర్మూర్‌టౌన్: అహంకార ధోరణితో వ్యవహరిస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను అడుగడుగునా అడ్డుకుంటామని యూఆర్‌పీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అరుణ జ్యోతి అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నర్సారెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న ఎమ్మెల్సీ పదవి విషయంలో మహేశ్‌కుమార్‌గౌడ్ అహంకార ధోరణితో ప్రవర్తిస్తున్నాడని అన్నారు. అలాగే రాష్ట ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్లెక్సీల్లో సీఎం ఫొటో పెట్టవద్దన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాటలు హాస్యస్పదంగా ఉన్నాయని అన్నారు. సమావేశంలో నర్సా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతులపై అవగాహన



పెర్కిట్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, పెర్కిట్, మామిడిపల్లి పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మంగళవారం తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా సేంద్రియ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మామిడిపల్లి శివారులోని బీజేపీ నాయకుడు పెద్దోళ్ల గంగారెడ్డి తోటను సందర్శించారు. తోటలో సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న చెరుకు, పండ్ల చెట్లు, కూరగాయలు మొదలైన పంటలను విద్యార్థులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రీన్ కోర్ కోర్డినేటర్ విద్యాసాగర్, హెచ్‌ఎంలు లక్ష్మీనర్సయ్య, డి రవీందర్, ఉపాధ్యాయులు గంగా నర్సయ్య, మునావర్, లింబాద్రి, పోచన్న, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	స్కైయ్ ఫోర్స్(హిందీ)-12.25 6.30, గేమ్ ఛేంజర్ (తెలుగు)-3.10, పుష్ప-2(తెలుగు)-9.15
స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00,10.00
స్క్రీన్-3	డాకు మహారాజు (తెలుగు)- 10.15, 10.10, హత్య(తెలుగు)-1.20, ఐ డెంటిటీ(తెలుగు)-4.25, గాంధీ తాత చెట్టు (తెలుగు)-7.40
స్క్రీన్-4	సంక్రాంతికి వస్తున్నాం - 12.00, 3.00, 6.00, 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 11.00, 1.30, 4.30, 7.20, 10.00
స్క్రీన్-2	ఐడెంటిటీ(తెలుగు)-10.40, డాకు మహారాజు (తెలుగు)-4.30 10.20, గేమ్ ఛేంజర్(తెలుగు)-7.20
స్క్రీన్-3	స్కైయ్ ఫోర్స్(హిందీ)- 11.00, 1.35, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-2	స్కైయ్ ఫోర్స్(హిందీ)-10.50, 1.35, 7.25, 10.10, డాకు మహారాజు (తెలుగు)- 4.20
స్క్రీన్-3	తొలిమనసు(తెలుగు)-11.05, గాంధీ తాత చెట్టు(తెలుగు)-2.10 8.00, గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.40, హత్య (తెలుగు)-10.30
స్క్రీన్ -4	డియర్ కృష్ణ(తెలుగు)-11.00 ఐడెంటిటీ (తెలుగు)-1.45 హాంగ్‌కాంగ్ వారియర్స్(తెలుగు)-5.00 డాకుమహారాజు(తెలుగు)-7.20 పుష్ప-02(తెలుగు)-10.25
లలితామహల్	గేమ్ ఛేంజర్ (తెలుగు)
దేవి	డాకు మహారాజు (తెలుగు)
నటరాజ్	స్కైయ్ ఫోర్స్(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,500	వెండి(కిలో)	94,800
22 క్యారెట్స్	76,275		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

సంక్షిప్తం

డైరీ ఆవిష్కరణ



వేల్పూర్: మండల కేంద్రంలో పీఆర్టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆయన నివాసంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో రేణుక, బోడ దేవానందం, సీవీ నరసింహారావు, కాంతయ్య, అంబుజరాణి, రాజేందర్‌గౌడ్, సురేశ్‌కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో..

రుద్రూర్: కోటగిరి, పొతంగల్ మండల కేంద్రాల్లో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా క్యాలెండర్‌ను ఆయా మండలాల విద్యాధికారులు ఎన్ శ్రీనివాస్ రావు, లోల శంకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కె భూపేందర్, ఈర్వంత్‌రావు, సుధాకర్, రాజేశ్ ఖన్నా, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నాగాపూర్‌లో రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు



బాల్కొండ: మండలంలోని నాగాపూర్‌లో విద్యుత్ లోవోల్టేజీ సమస్య తలెత్తకుండ ఉండేందుకు ప్రభుత్వం రెండు 25 కేవీఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేసింది. దీంతో మంగళవారం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను బిగించారు. గ్రామస్తులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రుద్రూర్: హైదరాబాద్‌లో వచ్చే నెల 7న నిర్వహించే లక్ష డప్పులు.. వెయ్యిగొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీస్ సీనియర్ నాయకుడు, ఏఎంసీ చైర్మన్ బందెల సంజీవ్ కోరారు. మండల కేంద్రంలో ప్రతి పల్లెలో కార్యక్రమంపై అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు. ఐక్యంగా ఉండి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



రెంజల్: మండలంలోని తాడ్‌బిలోలిలో ఇద్దరు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సాయారెడ్డి, ఖుద్దూస్, శ్రీనివాస్, శ్రీనివాస్, నర్సయ్య, సద్దాం, సురేశ్, బాబునాయక్, చంటి తదితరులు పాల్గొన్నారు.